epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 172 | మంగళవారం, 18 నవంబర్ 2025 | పేజీలు : 04



## డిసెంబర్ 14న
# మల్లన్న కల్యాణం

### కొమురవెల్లి జాతర తేదీల ప్రకటన

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణం, జాతర తేదీలు ప్రకటించారు. ఈ మేరకు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటన జారీ చేశారు. కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి కల్యాణోత్సవం డిసెంబర్ 14 ఉదయం 10.45 నిముషాలకు జరగుతుందని దేవాదాయ శాఖ తెలిపింది. స్వామి వారి కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందించనున్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

పే 3

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం గ్రీవెన్స్‌లో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలరు.

# భూచట్టాలపై అవగాహన ఉండాలి

- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సాగుయాత్ర

పే 4





## పంజా విసురుతున్న..
# చలి పులి

- రాష్ట్రంలో తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలు
- కొన్ని జిల్లాలో సింగిల్ డిజిట్‌లోనే..
- జాగ్రత్తగా ఉండాలంటున్న వాతావరణ శాఖ

తెలంగాణలో 'చలి' పులి పంజా విసురుతోంది. రాష్ట్రమంతటా సాధారణ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. 10 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలను వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.8 డిగ్రీల అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే గడిచిన 24 గంటల్లో పలు చోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి.

- మన చౌరాస్తా, హైదరాబాద్

2



# పంజా విసురుతున్న.. చలి పులి

- రాష్ట్రంలో తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలు
- కొన్ని జిల్లాలో సింగిల్ డిజిట్‌లోనే..
- జాగ్రత్తగా ఉండాలంటున్న వాతావరణ శాఖ

*తెలంగాణలో 'చలి' పులి పంజా విసురుతోంది. రాష్ట్రమంతటా సాధారణ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. 10 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలను వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.8 డిగ్రీల అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు వాతావరణశాఖ వెల్లడించింది. అలాగే గడిచిన 24 గంటల్లో పలు చోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. - మన చౌరాస్తా, హైదరాబాద్*

తెలంగాణలో గడిచిన 24 గంటల్లో పలు చోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌కు దగ్గరగా ఉన్న దక్షిణ, తూర్పు తూర్పు తీరప్రాంతాల్లో 14 నుంచి -17డిగ్రీలుగా ఉండే మితమైన చలి ఉటుందని అంచనా వేసింది. హైదరాబాద్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఉదయం సమయంలో మంచుతెరలు కమ్ముకుని ఉండడంతో వాహనదారులు ఒకింత ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక రాష్ట్రంలోని కొమురభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, జనగామ, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, సంగారెడ్డి, రాజన్నసిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, నాగర్ కర్నూల్, నాయణ్పేట్, మహబూబ్నగర్‌లో రెండు రోజులుగా చలి తీవ్ర పెరిగింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో 13 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. మంగళవారం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శీతలగాలులు వీచే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని చెప్పించింది. ఇక హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సోమవారం ఉదయం ఈ సీజన్‌లోనే ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోయాయని వాతావరణశాఖ తెలిపింది. హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలో 8.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు పేర్కొంది. రాజేంద్రనగర్‌లో 10, కంటోన్మెంట్‌లో 11.2, మారేడ్‌పల్లిలో 11.5, కుత్బుల్లాపూర్‌లో 12, గచ్చిబౌలిలో 12 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి.






## రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు వద్దు

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ప్రజలకు సూచించారు. వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను సీపీ కమిషనర్ అప్రమత్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా ఉంటుందని, ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నామని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను చేయవద్దని వరంగల్ సీపీ విజ్ఞప్తి చేశారు.



# పనులు పెండింగ్ కావొద్దు

- ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలి
- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ పెట్టొద్దని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, అర్జీ పెట్టుకున్న వారికి తగు సమాచారం అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, మండల స్పెషల్ అధికారులు నిరంతరం విజిట్ చేస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రీవెన్స్‌లో 39 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సుహాని, ఆర్డీవో గోపీరాం, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

జనగామ, మన చౌరాస్తా : జనగామ నియోజకవర్గానికి అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, యంగ్ ఇండియా ఇంటర్ గ్రేట్ హైస్కూల్ నర్సరీ నుంచి పీజీ వరకు విద్యాలయం ఏర్పాటు చేయాలని నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి కోరారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు.



## వినతులను పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ, మన చౌరాస్తా :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్, తదితర సమస్యలపై ప్రజలు 139 వినతులను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పలు మండలాలకు సంబంధించిన వినతులపై పరిష్కార చర్యల నిమిత్తం తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించాలి

### స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి బకాయి ఉన్న టెండర్ దారులు వెంటనే బకాయిలు చెల్లించకుంటే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం బకాయి ఉన్న టెండర్ దారుల ఆస్తులు జప్తు చేస్తామని స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న హెచ్చరించారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలయానికి బకాయి ఉన్న టెండర్ దారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 2008 నుంచి టెండర్ల బకాయిదారులు ఆలయానికి డబ్బులు చెల్లించడం లేదని, బకాయిదారులు పది రోజుల్లోగా డబ్బులు చెల్లించాలని, లేకుంటే ఆర్ఆర్ యాక్ట్ ద్వారా బకాయి టెండర్ దారుల ఆస్తులను జప్తు చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను నిలుపుదల చేస్తామని తెలిపారు. ఈనెల 25న మరోసారి బకాయి టెండర్ దారులతో సమావేశం నిర్వహిస్తామని ఆర్డీవో తెలిపారు. టెండర్ బాకాదారులు డబ్బులు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆర్డీవో కోరారు. సమావేశంలో తాసిల్దార్ శ్రీధర్, ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ సూపరింటెంట్ కొత్తపల్లి వెంకటయ్య, టెండర్ బకాయి దారులు పాల్గొన్నారు.




## పాలకుర్తి సోమేశ్వరాలయంలో

# ఝాన్సీ రెడ్డి పూజలు



**పాలకుర్తి, మన చౌరాస్తా :** కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయానికి చేరుకున్న ఝాన్సి రాజేందర్ రెడ్డికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి, ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర నెలలో చేసే పూజలు ప్రతి ఇంటికి శాంతి, అభివృద్ధి, సౌభాగ్యాలను తీసుకువస్తాయని పేర్కొన్నారు. స్థానికులు దేవాలయ అభివృద్ధి సంబంధిత అంశాలను వారి దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆలయాన్ని సందర్శించారని తెలిపారు. ఆలయాన్ని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏ ఎఫ్ సి చైర్మన్ లవుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యన్నారాయణ, పట్టణ అధ్యక్షులు నాగన్న, వీరమనేని యాకాంతరావు, చిలువేరి కృష్ణమూర్తి, పులి గణేష్ గౌడ్, ఆకుల నాగరాజు, పన్నీర్ వెంకన్న,స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ఆలయ సూపరింటెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి నూతన ఎస్సైగా మహేష్

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండల నూతన ఎస్సైగా మహేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మల్లికార్జున స్వామివారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అవాంఛనీయ సంఘటనలు. గొడవలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బంగారు లింగం కాయ అందజేత



**కొమురవెల్లి, మన చౌరస్తా :** శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి స్వామివారి అలంకరణ నిమిత్తం 20 గ్రాముల బంగారు లింగం కాయను హైదరాబాద్ ఓల్డ్ నల్లకుంటకు చెందిన ధనకొండ శివకుమార్ దంపతులు అందజేశారు. వీరి నాన్న 1984లో దొనకొండ కొమురయ్య సత్రం కూడా నిర్మించారు. ఈ సందర్భంగా ముఖ్య అర్చకులు, అకౌంటెంట్ శంకర్ అందజేసి రసీదు తీసుకున్నారు.

# భూచట్టాలపై అవగాహన ఉండాలి

- భూమి హక్కు పరీక్షలు చేయించుకోవాలి
- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్



**పాలకుర్తి, మన చౌరాస్తా :** భూచట్టాలపై రైతులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ రైతులకు సూచించారు. సాగుయాత్రలో భాగంగా సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు, పాలకుర్తి రైతు వేదికలలో వ్యవసాయ శాఖ సౌజన్యంతో లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న, పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, రైతు కమిషన్ అధికారి మహేష్ లతో కలిసి భూమి సునీల్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది భూపరీక్షలు చేపట్టే తరహాలో భూమి తన పేరున ఉందా లేదా అనే భూమి హక్కు పరీక్షలను రైతులు చేయించుకోవాలని సూచించారు. భూ చట్టాలన్నీ రైతులకు చుట్టాలుగా చేయడమే లక్ష్యమన్నారు. భూమి సమస్యలను పరిష్కరించుకోవడం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలతో పంట నష్టం జరిగితే రైతు చట్టాలను ఆశ్రయించాలని తెలిపారు. సాగునీటి సమస్య పరిష్కారం, బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకోవడం, పంటల భీమా చేయించుకోవడం, బూచట్టాల్లో భాగమేనని తెలిపారు. మార్కెట్ సమస్యలను పరిష్కరించుకునేందుకు భూ చట్టాలు దోహదపడతాయని తెలిపారు. నకిలీ విత్తనాలతో పంటలు దిగుబడి తగ్గడం, విత్తనాలు మొలకెత్తకపవడంతో రాస్తారోకోలు, ధర్నాలు చేయకుండా రైతులు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. చెరువులను, కుంటలను ఆక్రమించుకుంటే భూ చట్టాల ద్వారా ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రైతులకు భూ చట్టాలే కీలకమని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వెయ్యి గ్రామాల్లో సాగుయాత్రను నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ఖమ్మం, నల్లగొండ, మెదక్ జిల్లాలలో సాగుయాత్రను పూర్తి చేశామని ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగుయాత్రను ప్రారంభించామని అన్నారు. డిసెంబర్ 10 నాటికి సాగుయాత్రను హైదరాబాదులో ముగిస్తున్నామని అన్నారు. అనంతరం భూమి సునీల్ ను ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, మండల వ్యవసాయ అధికారి సింగారపు కరుణాకర్ లతోపాటు ఏఈవోలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లిప్స్ సంస్థ ప్రతినిధులు, న్యాయవాదులు జీవన్, అభిలాష్, మల్లేష్, ప్రవీణ్, రవి, సందీప్, ఏఈఓ జాటో రాధిక, సువర్ణ తోపాటు రైతులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ ఆలయంలో దీపోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** కార్తీక మాసం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కార్తీకమాసం 26వ రోజు సందర్భంగా కన్న పరశురాములు సత్తెమ్మ, దూడల రమేష్ శోభారాణి దంపతులచే ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. నమః పార్వతీ పతయే హర హర మహాదేవ శంభో శంకర శివోహం.... అంటూ ఆధ్యాత్మిక శోభతో భక్తులు కార్తిక దీపాలు వెలిగించి కైలాస వాసుడు పరమశివుని యొక్క నామస్మరణం చేశారు. కార్తీకమాసం పరమేశ్వరుని ప్రతిరోజు విశేషమైన అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల భక్తులకు స్వామివారి కృపా కటాక్షాలు ఆశిస్సులు లభిస్తాయని నమ్మకం. దీపోత్సవం అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు వెలిగించిన కార్తీక దీపాలు ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం విష్ణు హరిహరల పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి పద్మావతి, దోసపాటి శ్రీలక్ష్మి, మాదారపు కల్పన, నవ్య, దూడల నిషిత,బండోజు సరళ, గూడేళ్ళి సంధ్య, గట్టు విజయ, విమల,కేమెడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ధ్వంసం



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన జుర్రు సంపత్ అనే రైతుకు సంబంధించిన బావి వద్ద 15 లక్షల విలువ చేసే బోరు మోటారు పైపులు ఇతర వాటిని గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కక్ష పూరితంగానే కొంతమంది వ్యక్తులు తనను ఆర్థికంగా నష్టపరచాలనే ఉద్దేశం కొద్ది రెండు బోర్లు పూర్తిస్థాయిగా కరాబ్ చేయడం జరిగిందని దీనివల్ల పంటకు నీరు అందించలేకపోతున్నానని కన్నీరు పెట్టుకున్నాడు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# భీమదేవరపల్లిలో కబడ్డీ సెలెక్షన్స్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు సంబంధించిన జూనియర్ బాల-బాలికల కబడ్డీ జోన్ సెలెక్షన్స్ ఈ నెల 19వ తేదీ (బుధవారం) నవంబర్ 2025, మధ్యాహ్నం 3 గంటలకు కొత్తకొండ హై స్కూల్ మైదానంలో నిర్వహించబడనున్నాయని జోన్ చైర్మన్ శ్రీ మాచర్ల కుమారస్వామి గౌడ్ తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అలాగే జనవరి 18, 2006 తరువాత జన్మించి ఉండాలి. బరువు బాలురకు 70 కేజీలు, బాలికలకు 65 కేజీలు గా నిర్ణయించారు. జోన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23 నవంబర్ 2025 న హనుమకొండ జిల్లా పరిషత్ హై స్కూల్, వేలేరు లో జరిగే జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొంటారని జోన్ కార్యదర్శి పచ్చునూరి సునీల్ కుమార్ వెల్లడించారు. మూడు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తమ తమ మండలాల నుండి క్రీడాకారులను తీసుకుని రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఎస్. రవీందర్, ఏ. శ్రీనివాస్, ఎం. కర్ణాకర్, పిఈటి లు ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ బస్ జాతను జయప్రదం చేయండి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ఈ నెల 15న అదిలాబాద్ జిల్లా జోడేఘాట్ నుంచి బయలుదేరిన సిపిఐ బస్ జాత నేడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కు చేరుకుంటుందని ఈ జాతను జయప్రదం చేయవలసిందిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిపిఐ శతవసంతాల వేడుక సందర్భంగా జరిగే ఈ జాతర సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్, యా ఎస్ ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఆర్మీ అధికారులు



**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను చెన్నైలోని ఆర్మీ రిక్రూటింగ్ డీడీజి , బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, కల్నల్ సునీల్ యాదవ్ చర్చించారు.



**దీపారాధన..**

కార్తీకమాస సోమవారం సందర్భంగా నిడిగొండ గ్రామంలోని శివాలయం సమీపంలో గల కళ్యాణి చాళుక్యుల కాలం నాటి జైన మాన దీప స్తంభం వద్ద దీపారాధన నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా దీప వెలుగులను నోచుకొని దీప స్తంభానికి నేడు మళ్లీ ఆ చారిత్రక కాంతుల దీప్తితో దర్శించే అవకాశం కలిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

- మన చౌరాస్తా, రఘునాథపల్లి